ADMISSIONS ARE IN PROGRESS 2024-25
Secretary & Correspondent
Bikki Venkateshwarlu
M.Sc (Physicis), M.Ed.
Join your kids with us & Empower their Academic Excellence with Ethical Foundations
INDIRA VIDYALAYA
Nursery to VII class, English Medium
Near Bodrai, Mahabubabad.
Cell: 9701912300, 9705412300

దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 65 | గురువారం 06-03-2025 | ఎడిటర్ : వేముల అయోధ్య రాములు | పేజీలు : 4 | వెల : 5 రూ/..

# ఎస్సీ వర్గీకరణ.. బీసీ రిజర్వేషన్ల పెంపు!

**నేడు క్యాబినెట్ భేటీలో చర్చ**
**అసెంబ్లీలో బిల్లులు.. ఢిల్లీకి అఖిలపక్షం**
**42 శాతం కోటా కోసం**
**రాజ్యాంగ సవరణ అవకాశాలపై చర్చ**
**రేషన్‌కార్డులు, ఫ్యూచర్ సిటీ అథారిటీ,**
**అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలపై కూడా..**
**కొత్త మద్యం బ్రాండ్ల ధరల పెంపుపైనా!**
**యాదగిరిగుట్టకు ప్రత్యేక పాలక మండలి**
**ఏర్పాటు అంశంపైనా నిర్ణయం**



హైదరాబాద్, మార్చి 5:
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్లపై గురువారం మధ్యాహ్నం సచివాలయంలో జరగనున్న క్యాబినెట్ సమావేశంలో చర్చించనున్నారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలు, విద్య, ఉద్యోగాల్లో 42% రిజర్వేషన్ కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో ఇందుకు సంబంధించిన రెండు బిల్లులను అసెంబ్లీలో ప్రవేశపెట్టి చట్టంగా చేయాలని భావిస్తోంది. అదే విధంగా ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో ఈ రెండు అంశాలపైనా చర్చించి, వాటిని ఆమోదించనున్నారు. అదే విధంగా బీసీ రిజర్వేషన్ల అమలు కోసం అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లడం, 42% రిజర్వేషన్ అమలు అంశాన్ని రాజ్యాంగంలోని షెడ్యూల్ 9లో చేర్చేందుకు ఉన్న అవకాశాలు, కేంద్రంతో చర్చలు మొదలైన వాటిని క్యాబినెట్ భేటీలో చర్చకు తీసుకోనున్నట్లు తెలిసింది. వీటితో పాటు కొత్త రేషన్‌కార్డులు, హెచ్ఎండీఏ తరహాలో ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ ఏర్పాటు, భూభారతి విధివిధానాలు, అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నిర్వహణ తదితర అంశాలపైనా చర్చించనున్నారు. రాష్ట్రంలో కొత్త మద్యం బ్రాండ్ల విక్రయానికి ప్రభుత్వం అనుమతినిచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో దేశీ, విదేశీ కంపెనీల నుంచి వచ్చే కొత్త బ్రాండ్లు, ఇప్పటికే ఉన్న బ్రాండ్ల ధరల పెంపు అంశంపైనా క్యాబినెట్‌లో చర్చించే అవకాశాలున్నట్లు సమాచారం. ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి ప్రధానమంత్రి మోదీతోపాటు పలువురు కేంద్ర మంత్రులతో వరుసగా భేటీ అయ్యారు. ఆ విషయాలను కూడా మంత్రివర్గ సమావేశంలో మంత్రులతో సీఎం మాట్లాడే అవకాశం ఉంది. ఇసుక సరఫరాకు సంబంధించి ఇప్పటికే సీఎం రేవంత్.. అ?ధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో ఇసుక సరఫరా, ఇసుక ధరలపై ఒక నిర్ణయం తీసుకోనున్నట్టు సమాచారం. కృష్ణా, గోదావరి జలాల పంపిణీ, ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదం తదితర 35 అంశాలపై క్యాబినెట్ చర్చించనున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి.

### యాదగిరిగుట్టకు పాలక మండలి
యాదగిరిగుట్ట లక్ష్మీనర్సింహస్వామి ఆలయానికి.. తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు తరహాలో ప్రత్యేక పాలక మండలి ఏర్పాటు కానున్నట్లు సమాచారం. బోర్డులో చైర్మన్, 13 మంది సభ్యులు ఉండనున్నట్లు తెలుస్తోంది. ఈ అంశంపై క్యాబినెట్‌లో చర్చించి, ఆమోదించనున్నట్టు తెలిసింది.

# సీఎంను కలిసిన సీపీఐ బృందం



హైదరాబాద్,మార్చి5:
సీఎం రేవంత్ రెడ్డిని ఆయన స్వగృహంలో సీపీఐ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానికంగా జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు గురించి కొద్దిసేపు చర్చించారు. ఈ సందర్భంగా ఆ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో స్థానిక పరిస్థితుల ప్రభావం ఉంటుంది తప్పితే ఆయా పార్టీలు అలాగే రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వాల విధానాలు ప్రతిబింబించవని అన్నారు. అదే సందర్భంగా కాంగ్రెస్, సీపీఐల మధ్య 2023 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా జరిగిన ఒప్పందం ప్రకారంగా సీపీఐకి రెండు ఎమ్మెల్సీ స్థానాలు ఇవ్వాల్సి ఉన్నప్పటికి ప్రస్తుతం ఒక ఎమ్మెల్సీ స్థానాన్ని ఇవ్వాలని ముఖ్యమంత్రిని కోరామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అధిష్ఠానంతో మాట్లాడి సానుకూలంగానే స్పందించారని తెలిపారు. ఈ సమావేశంలో సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, పశ్య పద్మ, జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈటీ నరసింహ పాల్గొన్నారు.

మిగులు జలాలపై కేంద్రానికి
# లేఖ రాయండి
**చంద్రబాబుకు హరీష్ రావు సవాల్**



సిద్దిపేట,మార్చి5:
మిగులు జలాలే వాడుకుంటున్నామని అంటున్న చంద్రబాబు..దమ్ముంటే తెలంగాణ ప్రాజెక్టులపై అభ్యంతరం లేదని చెప్పాలని ఎపి సీఎం చంద్రబాబుకు మాజీ మంత్రి హరీష్ రావు సవాల్ విసిరారు. 'మీకు నిజంగా తెలంగాణపై ప్రేమ ఉంటే సమ్మక్క సారక్క, సీతమ్మ సాగర్, వార్ధా ప్రాజెక్టు, కాళేశ్వరంలో మూడో ప్రాజెక్టుకి అనుమతులు ఇవ్వమని కేంద్రానికి చెప్పండి. లేఖ రాయండని సవాల్ చేశారు. అప్పుడు మేము మీకు నిజంగా తెలంగాణపై ప్రేమ ఉందని నమ్ముతాం. మీ రెండు కళ్ళ సిద్దాంతం కరెక్ట్ అని చెబుతాం. కేంద్ర బడ్జెట్ లో మీ వాటా మీరు తీసుకున్నారు.. మరి తెలంగాణకి ఎందుకు ఇవ్వలేదని ఎందుకు ప్రశ్నించలేదు. మీకు తెలంగాణపై ప్రేమ లేదు.. మా హక్కుల కోసం ఏనాడు పోరాడలేదు. గోదావరిలో తెలంగాణకి 969 టీఎంసీల నీటిని కేటాయించారు. అవి మమ్మల్ని వాడుకొనివ్వండి.' అని హరీష్ రావు వ్యాఖ్యానించారు. మీరు మాట్లాడుతున్నదానికి మీ చేతలకు సంబంధం లేదని సీఎం చంద్రబాబును హరీష్ రావు విమర్శించారు. వైజాగ్ ఉక్కు పరిశ్రమలాగా మా ఆదిలాబాద్ సిమెంట్ ఫ్యాక్టరీని కాపాడాలని సూచించారు. పోలవరం ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇచ్చినట్టు పాలమూరు ప్రాజెక్టుకి జాతీయ హోదా అడగాలన్నారు. ఇక్కడ ఉన్న ఎంపీలు పార్లమెంట్లో మౌనం వహిస్తున్నారని.. ఇంత జరుగుతున్న సీఎం రేవంత్ ఎందుకు మౌనంగా ఉంటున్నారని విమర్శలు గుప్పించారు. 8మంది ఎంపిలున్న బిజెపి మాట్లాడదు..కాంగ్రెస్ ఎంపిలు నిలదీయడం లేదని మండిపడ్డారు.

# టన్నెల్ ప్రమాదం దురదృష్టకరం

**చురుకుగా సహాయక చర్యలు**
**కార్పొరేట్ కాలేజీలకు దీటుగా జూనియర్ కాలేజీలు**
**మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడి**



**నల్లగొండ,మార్చి5:** నల్లగొండ వరప్రదాయిని ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కూలడం చాలా దురదృష్ట కరమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్ట్ పూర్తి అయితే నల్గొండ నియోజకవర్గం పూర్తిగా సస్యశ్యామలమవుతుందన్నారు. టన్నెల్ వద్ద సహాయక పనులు చురుకుగా సాగుతున్నాయని, బిఆర్ఎస్ అర్థం లేని విమర్శలను పట్టించుకోబోమని అన్నారు. కార్పొరేట్ కాలేజీలకు ధీటుగా రాష్ట్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం కనగల్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనాన్ని మంత్రి కోమటిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహేంద్ర యూనివర్సిటీ సౌజన్యంతో గ్లూకోమా టెస్టింగ్ మిషన్లను నూతనంగా ఏర్పాటు చేసిన కనగల్ పీహెచ్సీలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మొట్టమొదటగా కనగల్ మండల కేంద్రాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంచుకొని మార్చి 6 నుంచి 300 మందికి గ్లూకోమ టెస్టులు చేయనున్నామని చెప్పారు. 40 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు గ్లూకోమా టెస్టులకు సహకరించాలని కోరారు. మెరుగైన వైద్యం కోసం ప్రతి నియోజకవర్గంలో మోడల్ పీహెచ్‌సీ ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని.. త్వరలోనే ప్రతి నియోజకవర్గంలో మోడల్ పీహెచ్?సీ ఏర్పాటు చేస్తామన్నారు.కనగల్ మండల కేంద్రంలోని తిమ్మన్నగూడెం నుండి సాగర్ హైవేకు రూ.15 కోట్లతో నిధులు మంజూరు అయ్యాయని.. అతి త్వరలో రోడ్డు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే.. గ్రామాలలో లింకు రోడ్లను పూర్తి చేస్తామని పేర్కొన్నారు. కనగల్ మండల కేంద్రంలో జూనియర్ కళాశాల మంజూరు చేశామని.. వచ్చే అకాడమీకి ఇయర్ నాటికి బిల్డింగ్ పూర్తి చేసి కాలేజీ ప్రారంభిస్తామని తెలిపారు. అలాగే.. జిల్లావ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ హాస్టల్స్?కు నూతన బిల్డింగులను కట్టిస్తామని చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ సమయంలో కూడా కలెక్టర్ ఇలా త్రిపాఠి నిర్విరామంగా జిల్లా మొత్తం తిరుగుతూ.. ఆయా మండలాలలోని ప్రభుత్వ హాస్పిటల్స్, ప్రభుత్వ హాస్టల్స్?ను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ జిల్లాను సురక్షితంగా చూసుకుంటున్నారని.. ఇలాంటి కలెక్టర్ మన జిల్లాలో పని చేయడం అదృష్టమన్నారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, డీఎంహెచ్ఓ శ్రీనివాస్, డిప్యూటీ డీఎంహెచ్ ఓ కళ్యాణ్ చక్రవర్తి, మండల పీహెచ్సీ డాక్టర్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, మండల ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# కేసు విచారణకు పలుమార్లు గైర్హాజరు

**రాహుల్‌కు 200 జరిమానా విధించిన యూపి కోర్టు**



లక్నో,మార్చి5:
ఓ కేసు విషయంలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి ఉత్తర్‌ప్రదేశ్‌లోని న్యాయస్థానం రూ.200 జరిమానా విధించింది. పదే పదే విచారణకు గైర్హాజరు అవుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంది. ఏప్రిల్ 14న తదుపరి విచారణకు హాజరు కాకుంటే మాత్రం తీవ్ర చర్యలుంటాయని రాహుల్ గాంధీని హెచ్చరించింది. మహారాష్ట్రలో 2022లో మీడియా సమావేశంలో మాట్లాడిన రాహుల్ గాంధీ.. వీర్ సావర్కర్ బ్రిటిష్ సేవకుడని, వారి నుంచి పెన్షన్ కూడా తీసుకున్నారని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలు స్వాతంత్ర్య సమరయోధుడైన వీర్ సావర్కర్‌ను కించపరిచే విధంగా ఉన్నాయని ఆరోపిస్తూ నృపేంద్ర పాండే అనే వ్యక్తి యూపీ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సమాజంలో విద్వేషాలు రెచ్చగొట్టేవిధంగా రాహుల్ వ్యాఖ్యలు ఉన్నాయని అందులో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌కు సంబంధించి తాజాగా మరోసారి విచారణ జరిగింది. రాహుల్ గాంధీ తరఫున న్యాయవాది ప్రన్ను అగర్వాల్ హాజరై.. ప్రస్తుతం లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా ఉన్న రాహుల్ గాంధీ బిజీగా ఉన్నారని, వ్యక్తిగత హాజరుకు మినహాయింపు ఇవ్వాలని కోరారు. అయితే, పదే పదే విచారణకు గైర్హాజరవుతున్న నేపథ్యంలో ఆయనకు రూ.200 జరిమానా విధించిన అప్పర్ చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ న్యాయస్థానం.. తదుపరి విచారణకు రాహుల్ తప్పకుండా హాజరు కావాలని ఆదేశించింది. లేని పక్షంలో నాన్ బెయిలబుల్ అరెస్టు వారెంటు జారీ చేస్తామని హెచ్చరించింది.

బీజేపీ, బీఆర్ఎస్ గొంతుకై
# మల్లన్న మాటలు


**ఎఐసీసీ అధినేతతో పోల్చుకునే స్థాయి మల్లన్నకు లేదు**
**సమయం ఇచ్చినా స్పందించలేదు : మంత్రి సీతక్క ఆగ్రహం**

**హైదరాబాద్,మార్చి5:** ఎఐసీసీ అధినేత రాహుల్‌గాంధీతో తీన్మార్ మల్లన్న పోల్చుకునే స్థాయి అతనికి లేదని మంత్రి సీతక్క అన్నారు. మల్లన్న వ్యాఖ్యలపై ఆమె బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కార్యకర్తల శ్రమతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని తెలిపారు. కొందరు నేతలు బీజేపీ, బీఆర్ఎస్ గొంతుకలై మాట్లాడుతున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ చేయలేనిది తాము చేశామని.. అభినందించాల్సింది పోయి విమర్శలు చేస్తారా అని ప్రశ్నించారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీతో పోల్చుకునే స్థాయి మల్లన్నది కాదని చెప్పారు. కులగణనపై అభ్యంతరాలు ఉంటే శాసనసమండలిలో మాట్లాడాలని అన్నారు. కులగణనకు 50 రోజుల సమయం ఇచ్చామని.. అది సరిపోదా అని మంత్రి సీతక్క నిలదీశారు. కాగా.. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌తో మంత్రి సీతక్క, షబ్బీర్ అలీ, జానారెడ్డి, జీవన్ రెడ్డి, వీహెచ్ తదితరులు విడివిడిగా గాంధీభవన్‌లో సమావేశమయ్యారు. పార్టీలో జరుగుతున్న పరిణామాలపై తమ అభిప్రాయాలను చెప్పాలని పీఏసీ సభ్యులను మీనాక్షి నటరాజన్ కోరారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలపై ఏఐసీసీ కార్యదర్శి వంశీ చంద్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మల్లన్న వ్యాఖ్యలను ఖండించారు. తన ఓటమికి సీఎం రేవంత్ రెడ్డి కారణం అంటూ మల్లన్న చేసిన వ్యాఖ్యలు కేవలం తన ఉనికి కోసమే అని చెప్పారు. తాను మహబూబ్‌నగర్ నుంచి ఎంపీగా పోటీ చేయాలన్నది అధిష్ఠానం నిర్ణయమని తెలిపారు. తన గెలుపు కోసం సీఎం రేవంత్ రెడ్డి ఎంతో శ్రమించారని చెప్పారు. బీఆర్ఎస్, బీజేపీ కుమ్మక్కు రాజకీయాల్లో భాగంగానే మహబూబ్ నగర్‌లో బీజేపీ గెలిచిందని అన్నారు. ఎమ్మెల్సీ కవిత జైల్లో ఉండటంతో ఆమెను బయటకు తీసుకు రావడం కోసం బీఆర్ఎస్ పార్టీ బీజేపీకి అమ్ముడుపోయిందని ఆరోపించారు. గతంలో కేసీఆర్ లాంటి నేతలు ఎంపీగా పని చేసిన మహబూబ్‌నగర్ సిట్టింగ్ సీట్లో బీఆర్ఎస్ డిపాజిట్ కోల్పోయి బీజేపీకి మద్దతు ఇచ్చిందని అన్నారు.

### మరణించిన వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగం కల్పించాలని

# మల్యాల ఉద్యాన కళాశాల ఏడికి వినతి పత్రం

**తొలి సమయం మహబూబాద్ మర్చి 5:**
జిల్లా కేంద్రంలోని స్థానిక జిల్లా కలెక్టరే ట్ కార్యాలయంలో మల్యాల జి.వి.ఆర్ హెచ్ ఆర్ ఎస్ టైం స్కేల్ క్యాజువల్ స్థానిక కార్మికుల కుటుంబాల సభ్యులు మరియు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మల్యాల ఉద్యాన కళాశాల ఏడి గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది . ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు బి అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ మల్యాల లో గత అనేక ఏళ్లుగా టైం స్కేల్ మరియు క్యాజువల్ కార్మికులుగా పనిచేసే చనిపోయిన కార్మిక కుటుంబాలకు చెందిన కుటుంబ సభ్యులకు, మరియు స్థానికులకు సర్క్యులర్ మేమ నెంబర్ 57 86 ల్యాబ్ 99 ను పరిగణలోకి తీసుకొని నూతనంగా ఏర్పాటైన ఉద్యాన కళాశాల మల్యాల లో కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ పద్ధతిలో జీవో ఎం ఎస్ నెంబర్ 110 ప్రకారం కొండా లక్ష్మణ్ ఉద్యాన యూనివర్సిటీ తెలంగాణలో సుమారు 79 పోస్టులలో వీరికి తక్షణమే తక్షణమే ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని బి అజయ్ సారధి రెడ్డి కోరారు మరియు మల్యాల కేంద్ర ఉద్యాన కళాశాలను తక్షణమే నిర్మాణం చేపట్టాలని కోరారు ఈ సందర్భంగా మల్యాల గ్రామానికి సంబంధించినటువంటి క్యాజువల్ కార్మికులుగా పనిచేసే చనిపోయిన కార్మిక కుటుంబాలకు అందరికీ ఉద్యోగ ఉపకాశాలు కల్పించాలని కోరారు ఈ సందర్భంగా స్థానిక కలెక్టరేట్



కార్యాలయంలో ఏడి గారికి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్కే షరీఫ్ పెరుగు కుమార్ తండా శ్రీనాథ్ నూకల సాయి కిరణ్ బుర్ర నరేష్ సుమన్ ఉపేందర్ వెంకన్న అలీ సాబ్ కొమరమ్మ వెంకన్న శ్రీశైలం ఖతేజా యాకూబ్ పాషా సలీమా మధరమ్మ మైబు సర్వర్ కతీజ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సమగ్ర అభివృద్ధిలో టీఎన్జీవోలు భాగస్వామ్యం కావాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 5**
జిల్లా అభివృద్ధి ప్రజల ఆకాంక్ష అయితే.. సమగ్ర అ భివృద్ధి మీ బాధ్యత అని టీఎన్జీవోస్ నాయకులను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. బుధవారం కలెక్టర్ చేతుల మీదుగా ఆ సంఘ నూతన డైరీ క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జితేష్ పాటిల్ మాట్లాడుతూ.. మారుతున్న పరిస్థితులకనుగుణంగా, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని జిల్లాల పరిధిలోని మున్సిపాలిటీలను, గ్రామాలను సమగ్రంగా అభివృద్ధి పరుచుకోవడానికి ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని, జిల్లా సమ్మిళితాభివృద్ధిని కొనసాగించేలా విస్తృత పరిధిలో ఒక సమీకృత విధానాన్ని రూపొందించుకోవాలని, జిల్లా అభ్యున్నతికి సలహాలు సూచనలు ఇవ్వాలని టీఎన్జీవోస్ నాయకులను కోరారు. ప్రధానంగా రైతులకు సాంకేతికతను అవలంబించడంపై మెరుగైన అవగాహన కల్పించడానికి విజ్ఞాన ప్రదర్శనలను నిర్వహించాలని, వ్యవసాయంలో యాంత్రీకరణను ప్రవేశపెట్టడానికి మరియు విస్తరించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని కలెక్టర్ అన్నారు. టీఎన్జీవో సంఘం తరపున వ్యవసాయ రంగం బలోపేతం కోసం అధికారులు సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడానికి కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో %చీ+రా% జిల్లా అధ్యక్షులు అమరనేని రామారావు, కార్యదర్శి సాయి భార్గవ్ చైతన్య మరియు జిల్లా కార్యవర్గం పాల్గొన్నారు.

# భద్రాచలం మిథిలా స్టేడియంలో జరుగుతున్న

# పనులు పరిశీలించిన ఎంపీ పోరిక బలరాం నాయక్

### శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దర్శనం ఎంపీ పోరిక బలరాం నాయక్




**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 5**
మహబూబాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గ పర్యటనలో భాగంగా భద్రాచలం మిథిలా స్టేడియం లో జరుగుతున్న పనులు పరిశీలించిన మహబూబాద్ పార్లమెంటు మెంబర్ పోరిక బలరాం నాయక్. శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దర్శనం చేసుకున్న అనంతరం ప్రసాదం నిధులుతో చేపట్టిన మిథిలా స్టేడియం పనులు త్వరితగతిన పూర్తి చేయాల ని వచ్చేనెల దక్షిణ భారతదేశంలోనే శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం రాష్ట్రంలో ఘనమైన ఉత్సవం జరుగు సందర్భంగా ఈ యొక్క పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ఈ పన్నుల యొక్క అలసత్వ వైఖరిని అధికారులకు ఫోన్ చేసి ఎందుకు నత్త నడక నడుస్తున్నాయి అనే విషయాన్ని తెలుసుకున్నారు, శ్రీ రామనవమిని కి పనులు త్వరితగతిన పూర్తి చేసి భక్తులకు సౌకర్యంగా ఉండే విధంగా చూడాలని కోరారు, శ్రీ సీతారామచంద్ర స్వామి కార్య నిర్వహణ అధికారి ఈవో ని దేవస్థానం అభివృద్ధి కార్యక్రమాలపై విషయాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే మల్కనగిరి నుండి పాండురంగాపురం వరకు వస్తున్న రైల్వే లైను,గోదావరి ఇవతల బాగాన భద్రాచలానికి అనుసంధానంగా ఉన్న ప్రాంతంలో రైల్వే జంక్షన్ ఏర్పాటు చేయాలని భారతదేశ ప్రధానమంత్రి మోదీని కోరారు అని తెలియజేశారు. అలాగే శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కల్యాణానికి ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు అధి సంఖ్యలో వచ్చే విధంగా ఉండేందుకు సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి, అలాగే డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అలాగే తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి అలాగే పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం అభివృద్ధికి ఎక్కువ నిధులు మంజూరు ఇవ్వాలని ఈ ప్రాంత ఎంపీగా వారి దృష్టికి తీసుకువెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తాండ్ర నరసింహారావు, చింతిరేల రవికుమార్, కురిచేటి శ్రీనివాసు, భూక్యా రంగా, అన్నం రామ్ రెడ్డి, రాచమల్ల రాము, మైనారిటీ నాయకులు అనీఫ్ ఎస్కే సాబీర్ సాబీర్ పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వసంతాల రాజేశ్వరి బండారు సుధాకర్ రూప తుమ్మల రాణి కట్టా కళ్యాణి దుమ్ముగూడెం మండలం నుండి లంకా శ్రీనివాసరావు శివ పిలక శ్రీనివాస్ రెడ్డి దర్శి సాంబశివరావు తదితరులు ఎంపీ పర్యటనలో పాల్గొన్నారు.

# సుజాతనగర్ పి ఏమ్ శ్రీ జిల్లా పరిషత్ పాఠశాలలో నూతన మరుగుదొడ్లు ధ్వంసం

### నూతనంగా నిర్మిస్తున్న లెట్రిన్ బేషన్ల్ పదుల సంఖ్యలో పగలగొట్టిన దుండగులు

**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 5**
సుజాతనగర్ మండల కేంద్రంలో పి. ఏమ్. శ్రీ. జెడ్ పి హెచ్ ఎస్ ప్రభుత్వ పాఠశాలలో నూతనంగా నిర్మిస్తున్న మరుగుదొడ్లు కాంట్రాక్ట్ పద్ధతిలో భూక్య రామ్ సింగ్ ఎన్. ఆర్. ఈ. జి. ఏస్. పథకం ద్వారా నిర్మిస్తున్నారు ఈ క్రమంలో రోజువారి విధంగా మంగళవారం సాయంత్రం ఏడు గంటల వరకు పని ముగించుకుని వెళ్లిన కాంట్రాక్టర్ తమ కూలీలతోటి ఉదయం వచ్చి పని ప్రారంభించి మరుగు దొడ్ల లోపలికి వెళ్లి చూడగా కొత్తగా నిర్మించిన మరుగుదొడ్డి బేషన్లు ను పగలగొట్టి ఉండటంతో ఏమి చేయాలో తోచని పరిస్థితిలో స్కూల్ ప్రధానోపాధ్యాయిరాలు అలాగే ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు తమ గోడును వినిపించుకున్నాడు చేస్తున్న కాంట్రాక్ట్ పద్ధతి లో వస్తువుల రేట్లు పెరిగి లాభం వస్తుందా నష్టం వస్తుందా అనే రీతిలో ఆలోచించుకునే అతనికి ఇప్పుడు ఈ గుర్తు తెలియని అగాంతకులు దుండగులు ఒక్కసారిగా ఆయన కష్టానికి నష్టం కలిగించారు ఏమి చేయాలో తోచని పరిస్థితిలో రామ్ సింగ్ స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ ఐ రమాదేవికి తన గోడును వెళ్లబుచ్చుకొని ఒక దరఖాస్తును ఇచ్చి తగిన విచారణ జరిపించి తమకు న్యాయం చేయాలని ఆమెను వేడుకున్నాడు కాంట్రాక్టర్కు



ఎస్ ఐ కేసును దర్యాప్తు చేస్తానని చెప్పారు అదే పాఠశాలలో గతంలో పాఠశాల విద్యార్థులు మంచినీళ్ల పంపుల దగ్గర అలాగే కిటికీలు కరెంటు బోర్డులు బల్బ్ హోల్డర్లు తలుపుల తాళాలు ధ్వంసం చేస్తూ ఉంటున్నట్టు సమాచారం పాఠశాలలలో చదువుకుంటున్న ఎంతోమంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిస్తున్నటువంటి పాఠశాలకు నష్టం తెచ్చి పెడుతున్నారని సమాచారం రాత్రులు అయితే గుట్టు చప్పుడు కాకుండా చట్ట వ్యతిరేక కార్యకలాపాలు కూడా నిర్వహిస్తున్నట్టు సమాచారం ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తున్న వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి తప్పు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె పూర్ణమ్మ ఏ. ఏ. పి. సి. చైర్మన్ చింతలపూడి సుజాత అన్నారు ఈ విషయం తెలిసిన కొంతమంది రాజకీయ నాయకులు విద్యావేత్తలు ప్రజా సంఘాలు ప్రజలు ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిని పట్టుకొని కఠినంగా శిక్షించాలని కోరుతున్నారు

# 58 మంది జర్నలిస్టుల లెక్క హైకోర్టులో ఉన్నది

**- మళ్ళీ ఇందిరమ్మ ఇండ్లు అంటూ**
**జర్నలిస్టుల్లో కలకలం ఎవరి ప్రయోజనం కోసం**

**- అసలు జర్నలిస్టులు ఎవరో!లెక్క తేలాకనే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి**

**తొలిసమయం, డెస్క్ హైదరాబాద్ మర్చి5:**
ఇందిరమ్మ ఇండ్లు అంటూ మరొక సారి వార్త తెరమీదికి రావడం మానుకోట జర్నలిస్ట్ల్లో కలకలం రేపుతోంది, ఆత్మగౌరవానికి సంబందించిన అంశాన్ని ఇజ్జత్ తీస్తున్నారని మానుకోట కోడై కూస్తోంది. ఎంతో మంది విద్యావంతులు, నిరుద్యోగులు విధిలేని పరిస్థితుల్లో జర్నలిస్ట్ ఫీల్డ్కు వస్తున్నారు. కనీసం 5సంవత్సరాలు సీనియారిటీ ప్రమాణాన్ని పెట్టకుండా ఇష్టారాజ్యాంగా ప్రజా ప్రతినిధుల, అధికారుల ఇంప్లుయెన్స్ తో ప్రభుత్వ భూములు జర్నలిస్తుల ముసుగులో పంచడం కరెక్ట్ కాదు, అది జర్నలిస్ట్ ల ఆత్మ గౌరవ అంశం. ఎన్నడు సరిగా వార్త రాయనోళ్లు, మానుకోట లో ఆధార్ కార్డు లేనోళ్ళు వైట్ కార్డు లేనోళ్ళు ఇప్పటికే ఇంటి నంబర్ ల తో సహా తీసుకున్నారు ఇదే అంశం ఓ జర్నలిస్ట్ ద్వారా అభ్యన్తరం తెలుపుతూ.. హై కోర్ట్కు వెళ్లడం జరిగింది. మరొక సారి ఇందిరమ్మ ఇండ్లు, డబుల్ బెడ్ రూమ్, జాగలు అంటూ జర్నలిస్టుల్లో లేని ఆలోచన క్రియేట్ చేయ్యోద్దని గతం లో అన్యాయం జరిగిన ఓ జర్నలిస్ట్ అభిప్రయంగా తెలుసుకోవాలి. ప్రభుత్వమే ఓ ప్రణాళిక ప్రకారం పక్కా జర్నలిస్తులను గుర్తించి ఇండ్ల స్థలాలు ఇందిరమ్మ ఇల్లు డబల్ బెడ్ రూమ్ లు ఇవ్వాలని అప్పటి వరకు ఎవరికి ఇవ్వకుండా కలెక్టర్ జాగ్రత్త పడాలని సీనియర్ జర్నలిస్తులు కోరుతున్నారు

## తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం

# జనరల్ బాడీనీ జయప్రదం చేయండి



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 5**
సుజాతనగర్ మండలం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఏఐకేఎస్ జనరల్ బాడీ సమావేశాన్ని జయప్రదం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల విశ్వనాథం డిమాండ్ చేశారు బుధవారం సుజాతనగర్ మండల కేంద్రంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో రైతు సంఘం ముఖ్య నాయకులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తక్షణమే పంటలకు గిట్టుబాటు ధరల చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు రైతుల తీసుకున్న పంట రుణాలను సంపూర్ణంగా రుణమాఫీ చేయాలని అన్నారు మిర్చి క్వింటాకు 25000 మద్దతు ధర కల్పించాలి అన్నారు. దేశంలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చాక మూడు నల్ల చట్టాలు రద్దు కోసం 700 మంది పైగా రైతుల ప్రాణ త్యాగంతో చేసిన పోరాటం వెలకట్టలేనిది అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగ సమస్యలను తక్షణమే పరిష్కరించకపోతే రైతులతో ఆందోళన తప్పదని హెచ్చరించారు.ఈనెల 25 26 27 నిజామాబాద్ పట్టణంలో రాష్ట్ర సంఘం మహాసభల నేపథ్యంలో పాల్వంచలోని జగన్నాథపురం లో జరిగే జనరల్ బాడీ సమావేశాని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ జిల్లా అధ్యక్షులు చంద్ర నరేంద్ర కుమార్, రైతు సంఘం జిల్లా నాయకులు తాళ్లూరి పాపారావు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు కుమారి హనుమంతరావు, ఏఐటియుసి మండల అధ్యక్షులు వీర్ల మల్లేష్, సిపిఐ మండల నాయకులు బొడ్డు కేశవరావు, కుమారి కృష్ణ, మేకల వెంకటేష్,గడ్డం రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం



**తొలి సమయంలో మార్చి5**
తొర్రుర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో సుమారు 60 మంది విద్యార్థులు బోధన,బోధ నేతర సిబ్బందిగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించడం జరిగింది స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జెల్ల.లక్ష్మీనారాయణ అధ్యక్షన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా తొర్రుర్ మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా బాధ్యతలు నిర్వహించారని, భవిష్యత్తులో కూడా తమ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలని ప్రతి ఒక్క విద్యార్థి నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని, క్రమశిక్షణ పాటించాలని బాగా చదువుకుని ఉన్నత లక్ష్యాలను అధిరోహించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారిగా సనాఐమన్, ఎంఈఓగా పవన్ తేజ, ప్రధానోపాధ్యాయుడిగా చరణ్ తేజ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పి.వెంకటేశ్వర్లు ఎస్. వీరస్వామి ఏ.బ్రహ్మానందరెడ్డి జడ్జిలుగా సిహెచ్ హైమావతి, .సబిహాభాను, బి సోమనాథరాజు, .లింగమూర్తి, అనిల్ కుమార్ రెడ్డి, ఏం రేణుకా దేవి, వందన,శంకర్ ఉపాధ్యాయులు ద.చంద్రమౌళి, పి.శ్రీనివాస్, యం.వీరేశం, యాదవ రెడ్డి, .యాక స్వామి, ప్రభాకర్ రావు, ప్రవీణ్ రెడ్డి, జ్యోతి ఎం.విజయ ఏ.జ్యోతి, .కవిత,షహనాజ్ బేగం, కుమారస్వామి కుమారస్వామి .రామకృష్ణ .జావిద్ పాషా నిర్మల, వెంకటేశ్వర్లు, ఆపర్ణ, రోజా రాణి విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు కమిషనర్ చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరిగింది.

# రాహుల్ జపం.. మోడీ జపం..

-రెండు పార్టీల్లోను చెబితే వినేవారు,
ఎన్నికల్లో డబ్బు సంచులు మోసే వారు.
పంచే వారికే ప్రియారిటీ,
ఎన్నికల సీజన్‌లో ట్రాక్ రికార్డింగ్‌లు డీజేలు
ఆ తర్వాత అంతా కోల్డ్ మానేజ్ మెంట్
- ప్రతిపక్షం అనేది లేదు ప్రభత్వసంపద,
భూములు దాదాపుగా గుట్కాయ స్వాహా...

# సర్వం కృష్ణార్పణం




## రెండు పార్టీల్లోనూ నిజమైన కార్యకర్తలు నాయకుల ఉనికి ప్రశ్నర్థకమే..

"కేంద్రం లో బీజేపీ కాంగ్రెస్ పరస్పర వ్యతిరేక విరుద్ధ భావజాలం, అవి రెండు పార్లమెంట్ ను వేదికగా భారత్ మాతాకి జై అంటూ మోడీ.., రాజ్యాంగాన్ని చేత పట్టుకొని రాజ్యాంగాన్ని కాపాడాలి అని రాహుల్ గాంధీ, అయితే అన్ని రాష్ట్రాల్లో ఆ రెండు పార్టీలు వాటి నిర్మాణం అవి పనిచేసే తీరు గురించి చెప్పడానికి ముందు మానుకోట లో బీజేపీ కాంగ్రెస్ లు వాటి నిర్మాణం, అవి పనిచేసే తీరు మాట్లాడుకుందాం,"

**తొలి సమయం ప్రధాన ప్రతినిధి మహబూబాబాద్5:** మానుకోట లో కాంగ్రెస్ అత్యధిక మెజారిటీతో గెలిచింది సుమారు 50 వేల మజారిటీ.. ఆగెలుపుకు కేవలం బిఆర్ ఎస్ నిరంకుశ దోపిడీ దొర పాలనకు తోడుగా రాహుల్ జోడో యాత్ర, రాజస్థాన్ లోని చింతన్ శిబిర్ లో చట్ట సభల్లో 50 శాతం రిజర్వేషన్ ప్రకటన.. ఈ రెండు జోరుగా పనిచేసాయి, మానుకోట లో కూడా జోరుగా కాంగ్రెస్ గెలిచింది, అయితే ఓ 5ఏండ్లు వాళ్లు ఇంకో 5ఏళ్ళు మేము అన్నట్లు గానే గెలిచిన తీరు పరిపాలన కొనసాగు తోంది. కేంద్ర రాష్ట్ర రాజకీయాలు. రాహుల్ మంత్రం కేవలం ఎన్నికల సందర్భంగా మాత్రమే ఆ తర్వాత, రాహుల్ గాంధీ స్మరణకూడా ఉచ్చారణ చేయలేని పాత క్యాడర్ మాత్రమే కాంగ్రెస్ రాజకీయా ల్లో ఉత్సాహంగా ముందుకు రావడం దారుణం అనే విమర్శలు ఆ పార్టీలోనే కొనసాగడం గమనార్హం.. కాంగ్రెస్ గొంతుక గా బిఆర్ఎస్ బీజేపీ పై మాట్లాడినోళ్లను కరివేపాకు చందంగా పడేసిన తీరు రాహుల్ వేగన్ని తగ్గించడం కాదా,అనే విశ్లేషణలు ప్రతిపక్ష కాముఖుల్లో ఉన్నాయి, కేంద్రం లేదు రాష్ట్రం లేదు దీపం ఉండగానే ఇల్లు సక్కదిద్దు కుందాం అనే ధోరణి, అవగాహణ మాత్రమే మానుకోట కాంగ్రెస్ లో ఉంటే కాంగ్రెస్ కు కష్టకాలమే అనే విమర్శలు సర్వత్రా ఉన్నాయి

**మానుకోట బీజేపీ లో పరేషాన్..**

జై శ్రీరామ్.భారత్ మతాకి జై, కరాగ్రేవసతే లక్ష్మి అని సంగ్ పరివార్ ప్రేరణ తో బీజేపీని ఏండ్ల తరబడి ఒడిసి పట్టుకున్న ఒక వర్గం ఇప్పుడు ఒంటరిది అయ్యింది రెక్కలు తెగిన పక్షిలా విలపిస్తోంది. పెట్టుబడి దారుడి చేతుల్లో బంది అయ్యింది.. మంచోడు మంచోడు అంటే మంచం ఎక్కి కూచున్నట్లు సంగ్ పరివార్ తో ప్రేరణ పొందిన కొద్ది క్యాడర్ కు కూడా పచ్చనోట్ల జ్వరం ఒచ్చింది.వెరసి మానుకోట బీజేపీ లో కూడా బావజాల పరమైన క్యాడర్ పై పెట్టుబడి దే పై చేయి అయ్యింది. కేవలం మోడీ జపం చెయ్యడం, నాలుగు రాళ్లు వెనక్కు వేసుకోవడం ఇదే తతంగం మానుకోట బీజేపీ లో జరుగుతోంది అనేది ఓపెన్ సీక్రెట్ గా టాక్ నడుస్తోంది గత ఎంపి ఎన్నికల్లో లక్షా 30వేల ఓట్లు ప్రోది చేసుకున్న బీజేపీ సంవత్సరకాలంగా జిల్లా లో జరిగిన జరుగతున్న అవినీతి పై మాట్లాకపోవడం పై పలు అనుమానాకు తావిస్తోంది.

వీళ్లకు బీజేపీ జిల్లా పదవి మీద ఉన్న ఫోకస్ ప్రతిపక్ష పాత్రపై లేక పోవడంలో ప్రజలకు నష్టం కదా!అనే ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి. కేవలం ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పై బండ బూతుల ప్రయోగం, ట్రాక్ రికార్డింగ్, ధ్వనులతో జిల్లా మొత్తం బొబ్బకొట్టించడం ఇదే తతంగా బీజేపీ లో కొనసాగడం విడ్డూరాన్ని వ్యక్తం చేస్తోంది.."జిల్లాలో కాంగ్రెస్ బీజేపీ లు భావజాలాలు, మోడీలు రాహుల్ గాంధీ బొమ్మలు ప్లెక్సీలు ఉత్తబూచి మాత్రమే ఎన్నికల్లో కోల్డ్ మానేజ్ మెంట్ నడుస్తోంది అనే అనుమానాలు సర్వత్రా ఆసక్తిని రేపుతున్నాయి"

# మహిళలతో రేవంత్ రెడ్డి సర్కారు ఆటలాడుతోంది

**మహిళలను మభ్యపెట్టి మోసం చేయాలని చూస్తోంది**
**పూటకో మాట.. గంటకో మంత్రి ప్రకటనలతో కాలం వెళ్లదీస్తోన్న కాంగ్రెస్**
**మోసపూరిత హామీలతో మహిళలకు ఆశచూపి కాంగ్రెస్ అందలం**
**మహిళా దినోత్సవం నాడు మహిళలకు ఇచ్చిన హామీలపై ప్రకటన చేయాలి**
**కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి**




**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 5** మహిళలతో రేవంత్ రెడ్డి సర్కారు ఆటలాడుతోందని, మహిళలను మభ్యపెట్టి మోసం చేస్తోందని, పూటకో మాట.. గంటకో మంత్రి ప్రకటనలతో కాంగ్రెస్ ప్రభుత్వం కాలం వెళ్లదీస్తోన్నదని, మోసపూరిత హామీలతో మహిళలకు ఆశచూపి కాంగ్రెస్ అందలమెక్కిందని, మహిళా దినోత్సవం నాడు మహిళలకు ఇచ్చిన హామీలపై స్పష్టమైన ప్రకటన చేయాలని కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, బిఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు బుధవారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళలతో కలిసి కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాపు సీతాలక్ష్మి మాట్లాడుతూ... మహిళలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మార్చి 8లోగా మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సహాయంతో పాటు 18 ఏళ్లు నిండిన ఆడపిల్లలకు స్కూటీలు, కళ్యాణ లక్ష్మి పథకంతో పాటు తులం బంగారం వంటి హామీలపై కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు. మహిళలకు ఇచ్చిన హామీల అమలుకు ఒత్తిడి తెచ్చేందుకు జాగృతి అధ్యక్షురాలు,ఎమ్మెల్సీ శ్రీమతి కల్వకుంట్ల కవిత 'పోస్టు కార్డు ఉద్యమాన్ని' ప్రారంభించారని, తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో 10,000 పోస్టు కార్డులను సోనియా గాంధీ కి పంపించనున్నారని , ఇదే రీతిలో భద్రాద్రి కొత్తగూడెంలోని మహిళా లోకాన్ని ఏకం చేసి సోనియా గాంధీకి పోస్టుకార్డులు పంపిస్తామని హెచ్చరించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామన్న ముఖ్యమంత్రి ప్రకటనకు నేడు అమలు చేస్తున్న పథకాలకు నక్కకు నాగలోకానికి ఉన్న తేడా ఉందని, మహిళా రిజర్వేషన్ చట్టాన్ని అమలుకు కాంగ్రెస్ పార్టీ కేంద్రాన్ని ఎందుకు ప్రశ్నించడం లేదు..? అని అన్నారు. 18 ఏళ్లు నిండిన ఆడపిల్లలకు స్కూటీలు, కళ్యాణ లక్ష్మి పథకంతో పాటు తులం బంగారం ఇస్తామని మోసం చేశారని, వడ్డీ లేని రుణాలపై ప్రభుత్వం అందంగా అబద్ధాలు చెబుతోందని, మహిళలతో రేవంత్ రెడ్డి సర్కారు ఆటలాడుతోందన్నారు. ఈ నెల 8వ తేదీలోగా మహిళలకు నెలకు రూ 2500 ఇవ్వడంతో పాటు అన్ని హామీలపై కార్యాచరణ ప్రకటించాలని, మహిళలకు ఇచ్చిన హామీలపై ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మహిళా శక్తిని ఏకం చేసి బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలకు వెనుకాడబోమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తొగరు రాజశేఖర్, హుస్సేన్, జయరాం, సరేందర్, ఖాజాభక్ష్, షరీఫ్, లావుడ్యా సత్యనారాయణ, జి.శ్రీనివాస్, షమ్మీ, మాజీ కౌన్సిలర్ వేముల ప్రసాద్, మద్దెల సుధీర్,మధు,సురేందర్,శ్రీను రాజారాణి, భారతి, రాజమ్మ, రాణి ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలందరికీ క్రమం తప్పకుండా టీకాలు వేయించాలి

**మహబూబాబాద్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి మురళీధర్**



**తొలిసమయం మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 05** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి మురళీధర్ ఆదేశానుసారంబుధవారం ఆరోగ్య విద్యా బోధకులు కే.వెంకటేశ్వర్ రాజు, పురుషోత్తం,అర్బన్ హెల్త్ సెంటర్ పరిధిలోని, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఇందిరానగర్ కాలనీలో వ్యాధి నిరోధకాల టీకాల కార్యక్రమాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ క్రమం తప్పకుండా టీకాలు వేయించాలని, మొదటి కాన్పు రెండవ కాన్పు మధ్య ఎడమ ఉండడానికి కోసము తాత్కాలిక పద్ధతులు గూర్చి తల్లులకు అవగాహన కల్పించడంతోపాటు, పర్మినెంట్ మెథడ్స్ స్త్రీలకు ట్యూబెక్టమీ, మగవారికి వ్యాసేక్టమీ ఆపరేషన్లు పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ నర్మద పిడిఎంఓ,దీనా ఆరోగ్య కార్యకర్త, రేణుక,మంగ,కళావతి పాల్గొన్నారు.

## గూడెంలో ఘనంగా పోట్ల నాగేశ్వరరావు జన్మదిన వేడుకలు



**తొలిసమయం, కొత్తగూడెం మార్చి 05 :** సీనియర్ రాజకీయ వేత్త, విద్యాదాత, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు జన్మదిన వేడుకలు భద్రాద్రి జిల్లా కేంద్రం కొత్తగూడెం లోని డీసీసీ కార్యాలయంలో పార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. టీపీసీసీ సభ్యులు జెబి శౌరి, మైనారిటీ సెల్ కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షులు మొహమ్మద్ గౌస్, జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు అల్లాడి నరసింహారావు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ సుధీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన పోట్ల నాగేశ్వరావు వివాద రహిత రాజకీయ జీవితం తమకందరికీ ఆదర్శమని చెప్పారు. ఆయన నాయకత్వంలో పని ముందుకు వెళ్తున్నందుకు సంతోషంగా ఉందని, ఆయనకు భగవంతుడు ఆయురారోగ్యాలను ప్రసాదించాలని కోరారు. ఈ జన్మదిన వేడుకల్లో ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు జేబీ శౌరి, కొత్తగూడెం మైనార్టీ సెల్ అధ్యక్షులు మొహమ్మద్ గౌస్, జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు అల్లడి నరసింహారావు, ఎన్ఎస్ యూఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు అజ్మీర సురేష్ నాయక్, వార్డ్ కౌన్సిలర్ తంగెళ్ల లక్ష్మణ్, గరీబ్ పేట మాజీ ఎంపీటీసీ కసనబోయిన భద్రం, మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ ఎండి దావూద్, యువజన కాంగ్రెస్ టౌన్ వైస్ ప్రెసిడెంట్ ఎండి ఉస్మాన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఏలూరి రాందాస్, కల్లెం నరసింహారావు, గుండా రవి, భూక్య గిరి ప్రసాద్, వినయ్, జయ ప్రకాష్, బీరెల్లి భద్రం, సాంగు యలద్రి, సాయి, రంజిత్ నాయుడు, ఈశ్వర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్‌ను సన్మానించిన భద్రాచలం ఎన్ఎస్ యూఐ బృందం

**తొలిసమయం, కొత్తగూడెం మార్చి 05 :**



కొత్తగూడెంలోని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షు లు చీకటి కార్తీక్ ను ఎన్ఎస్ యూఐ భద్రాచలం అసెంబ్లీ అధ్యక్షులు సరెళ్ల వెంకటేష్ మర్యాదపూ ర్వకంగా కలిశారు. అనంతరం వారిని శాలువాతో సన్మానించి పూల బొకే ఇచ్చి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ సోషల్ మీడియా భద్రాచలం కో-ఆర్డినేటర్ కొత్త శ్రీనివాస్, యువజన నాయకులు పఠాన్ ఇమ్రాన్ ఖాన్, సాంబ శివ నాయక్, తాటి పవన్, గులాం మతిన్, రామ్మూర్తి, ప్రణయ్, మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకాంత్ జన్మదిన వేడుకలు

**తొలిసమయం, కొత్తగూడెం, మార్చి 05 :**



సుజాతనగర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వాంకుడోత్ శ్రీకాంత్ జన్మదిన వేడుకలు కొత్తగూడెంలోని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ ఆఫీస్ లో యూత్ కాంగ్రెస్ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ సమక్షంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పాల సత్యనా రాయణ రెడ్డి, గులాం మతిన్, తాటి పవన్, రామ్మూర్తి, జయ్ సూర్య, ప్రణయ్, సాయి, జీడీ సందీప్, సాగర్, మౌనిష్, టిల్లు, రాజేష్, రాజు, మాజీ సర్పంచ్ బండ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# అనధికార లే అవుట్ల క్రమబద్ధీకరణకు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా క్రమబద్ధీకరణ చేసుకోవాలి

**- ఈనెల 31వ తేదీలోగా చేసుకుంటే 25 శాతం రాయితీ - మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ వెల్లడి**

**మహబూబాబాద్ జిల్లా తొలిసమయం ప్రతినిధి ఏజాజ్ అలీ మార్చి 05**



అనధికార లే ఔట్ల క్రమబద్ధికరణకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించిందని ఈ నెల 31వ తేదీలోగా చేసుకుంటే 25 శాతం రాయితీ ఇస్తుందని జిల్లాలోని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని, క్షేత్రస్థాయిలో ప్రజలందరికీ ఈ అవకాశం తెలిసే విధంగా ప్రచారం టామ్ టామ్, నిర్వహించాలని అధికారులకు సూచించారు,జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో (స్థానిక సంస్థల,) (రెవెన్యూ )అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టోప్పో, కె.వీరబ్రహ్మాచారి, సంబంధిత అధికారులతో కలిసి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్.ఆర్.ఎస్ %-% 2020 క్రింద రాష్ట్ర వ్యాప్తంగా దరఖాస్తులు వచ్చాయని. గత సెప్టెంబర్ 2024 లో జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం కొన్ని దరఖాస్తుల క్రమబద్ధీకరణ అయింది. ఎల్ఆర్ఎస్ ప్రక్రియను సులభతరం చేసేందుకు ప్రభుత్వం కొన్ని నూతన నిర్ణయాలు తీసుకుంది. ఎల్ఆర్ఎస్ ప్లాట్ రిజిస్ట్రేషన్ సమయంలో రుసుము చెల్లించి క్రమబద్ధీకరణ చేసుకోవచ్చని తెలిపారు. లక్షా 90 వేల వరకు ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల ఆమోదించే వాటికి మార్చి 31వ తేదీ వరకు క్రమబద్ధీకరణ చేసుకుంటే చెల్లించాల్సిన రుసుములో 25% మినహాయింపు ఉంటుందన్నారు. సబ్ రిజిస్టర్ ద్వారా నిర్ణీత నమూనాలో నూతన దరఖాస్తులు సేకరించి ఎల్ఆర్ఎస్ కోసం మున్సిపల్ శాఖకు వివరాలు పంపించి క్రమబద్ధీకరిస్తారన్నారు.ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా క్రమబద్ధీకరణ చేసుకోవాలి. ఈ నెల 31వ తేదీ వరకు ప్రభుత్వం అందించిన అవకాశాన్ని వినియోగించుకొని 25% రాయితీ పొందాన్నారు,2020 సంవత్సరంలో రూ 1000/- కట్టి ఎల్ఆర్ఎస్ లో దరఖాస్తు చేసుకున్న వారి అర్జీల పరిశీలన ప్రారంభమైంది. తమ ప్లాటు రెగ్యులరైజ్ చేసుకునే వారికి ప్లాటు రిజిస్ట్రేషన్ చేసుకున్న వాటి వాల్యుయేషన్ ప్రకారం ఎల్ఆర్ఎస్లో దరఖాస్తు ఫీజు వేస్తారు. దీంతో ఎల్ఆర్ఎస్లో దరఖాస్తు చేసుకున్న వారికి లాభం జరుగుతుంది. 2020 సంవత్సరంలో అప్లికేషన్ చేసుకున్నవారు, తమ తమ పురపాలక, సంబంధిత కార్యాలయాల్లో సంప్రదించి తమ ప్లాటును రెగ్యులైజ్ చేసుకోగలరన్నారు.అనధికార లే ఔట్ల క్రమబద్ధీకరణకు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ఏమైనా అనుమానాలు, ఇబ్బందులు ఎదురైతే సంబంధిత మునిసిపల్, గ్రామపంచాయతీ కార్యాలయాలలోని హెల్ప్ డెస్క్ ను సంప్రదించాలని, జిల్లాలోని అర్హులైన వారందరూ గడువులోగా తమ ప్లాట్లను రెగ్యులరైజ్ చేసుకోవాలన్నారు.ఈ సమావేశంలో జెడ్పీ సి.ఈ.ఓ పురుషోత్తం,డి.పి.ఓ హరిప్రసాద్, జిల్లా టౌన్ ప్లానింగ్ అధికారి సాయి కిరణ్, మునిసిపాలిటీల కమిషనర్లు, మండలాల డిప్యూటీ తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## కృషి, పట్టుదల, క్రమశిక్షణ ఉంటే జీవితంలో సాధించలేనిది ఏదీ లేదు

**ప్రధానోపాధ్యాయురాలు గుమ్మడి లలిత**

**ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు**



**తొలిసమయం కొత్తగూడ ప్రతినిధి ఏజాజ్ అలీ మార్చి 05**

కృషి, పట్టుదల, క్రమశిక్షణ ఉంటే జీవితంలో సాధించలేనిది ఏదీ ఉండదని ప్రధానోపాధ్యాయురాలు గుమ్మడి లలిత అన్నారు. గురువారం కొత్తగూడ మండల కేంద్రంలోని ఎం పి యూ పి ఎస్ పాఠశాలలో హెచ్ ఎం గుమ్మడి లలిత ఆధ్వర్యంలో స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించి ఒక్కరోజు ఉపాధ్యాయులుగా, ప్రజాప్రతినిధులుగా, అధికారులుగా విద్యార్థులు వ్యవహరించారు. ఒక్క రోజు విద్యార్థులు కనపర్చిన తీరు ఉపాధ్యాయులను తల్లి తండ్రులను, గ్రామస్తులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు లలిత మాట్లాడుతూ..విద్యార్థులు ఉపాధ్యాయులుగా విధులు నిర్వ హించడం హర్షణీయం మని అనంతపరం సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనపర్చిన వారికీ బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమం లో సరస్వతి, మోహన్,రమేష్, రాధిక, భారతి,శంకరయ్య, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## నాగా సీతారాములుకు ఎమ్మెల్సీ టికెట్ ఇవ్వాలి

**మైనారిటీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి కరీం పాషా**



**తొలిసమయం, కొత్తగూడెం మార్చి 05:**

సామాన్య కార్యకర్తలకు, పార్టీ అభివృద్ధి కోసం కష్టపడి పనిచేసే వారికి సముచిత స్థానం ఇవ్వాల్సిన భాద్యత కాంగ్రెస్ పార్టీపై ఉందని, టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములుకు ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ పదవి ఇవ్వడం ద్వారా నిరూపించుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు ఎండి కరీం పాషా అన్నారు. గత 35 సంవత్సరాలనుండి కాంగ్రెస్ పార్టీ కోసం నిస్వార్థంగా పనిచేస్తున్న నాగా సీతారాములు కర్తవ్య దీక్షను పరిగణలోకి తీసుకుని ఆయనకు ఎమ్మెల్సీ అవకాశం ఇవ్వాలని ఆయన అధిష్టానాన్ని కోరారు. విద్యావేత్తగా, సీనియర్ రాజకీయ నాయకుడిగా జిల్లాలో మంచి పేరున్న సీతారాములు 2018 కొత్తగూడెం నియోజకవర్గ అసెంబ్లీ టికెట్ అవకాశం వచ్చినప్పటికి రాజకీయ సమీకరణల వల్ల టికెట్ దక్కలేదని, కాంగ్రెస్ టికెట్ పై గెలిచిన ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు పార్టీ మారినప్పుడు కాంగ్రెస్ కార్యకర్తలకు, నియోజకవర్గ ప్రజలకు అండగా నిలబడి పెద్దన్నగా నిలబడి కరోనా కాలంలో తన ట్రస్ట్ తరపున అనేక సేవా కార్యక్రమాలు చేపట్టిన నాగా సీతారాములుకు 2023 అసెంబ్లీ టికెట్ దక్కినట్టే దక్కినప్పటికి పొత్తుల్లో భాగంగా కొత్తగూడెం సీటును సిపిఐ కు కేటాయించిన అధిష్టానం రాబోయే రోజుల్లో సముచిత గౌరవం ఇస్తామన్న విషయాన్ని పరిగణలోకి తీసుకుని ఆయనకు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని కరీం పాషా డిమాండ్ చేశారు.

## ఆప్కారి శాఖ కార్యాలయంలో రస బస...

**తొలిసమయం మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏజాజ్ అలీ మార్చి 05**



మహబూబాబాద్ జిల్లా ఆబ్కారీ శాఖ కార్యాలయంలో బుధవారం నిర్వహిస్తున్న వాహనాల వేలం పాటలో రసభస చోటుచేసుకుంది. గతంలో వేలం వేసిన వాహనాలను క్లియర్ ఎందుకు చేయలేదు. అంటూ అధికారులను నిలదీసినకొనుగోలు దారులుమండే ఎండలో నిడ లేక తాగు నీరు లేకుండా ఏర్పాట్లపై ఆగ్రహం. వ్యక్తం చేసిన కొనుగోలుదారులు కార్యాలయంలోకి దూసుకువచ్చి వాగ్వివాదం చేసిన వాహన కొనుగోలు దారులు పరిస్థితి సమీక్షించిన కానిస్టేబుల్ అనంతరం సద్దుమదిన వివాదం ఈవేళ బాటలో మహబూబాబాద్ జిల్లా అధికారి కిరణ్, సీఐ చిరంజీవి, ఎస్సై మౌనిక, కానిస్టేబుల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేదోడి పిల్లలు, ధనవంతుల పిల్లల్లా చదవాలి

**మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్**

**గురుకుల బాలికల పాఠశాలను ఆకస్మిక తనిఖీ**



**తొలిసమయం భద్రాచలం మార్చి 05**

భద్రాచలంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల,కళాశాల ను ఆకస్మిక తనిఖీ చేసిన మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు శ్రీ పోరిక బలరాం నాయక్ అనంతరం నేరుగా విద్యార్థులతో ముచ్చటించి,వారికి ఉన్న సమస్యలను అడిగి తెలుసుకొని రాష్ట్ర గురుకులం కమిషనర్ తో మాట్లాడి సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు.నాణ్యమైన ఫుడ్ అందించాలని సిబ్బందికి సూచించారు.40 శాతం డైట్ చార్జీలు, 250 శాతం కాస్మోటిక్ చార్జీలను పెంచింది ఇందిరమ్మ ప్రభుత్వం అని తెలిపారు. పేదోడి పిల్లలు, ధనవంతుల పిల్లల్లా చదవాలి పిలుపునిచ్చారు.

## మహిళలపై అణిచివేతకు కారణమైన బూర్జవా వర్గ వారసత్వాన్ని పాలదోలండి

**ఆదివాసీ మహిళా రాష్ట్ర సదస్సును విజయవంతం చేద్దాం**

**ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ కొత్తగూడ మండల అధ్యక్షుడు పూనేం సందీప్**

తొలిసమయం మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ ప్రతినిధి ఏజాజ్ అలీ మార్చి 05



దిశ, కొత్తగూడ :మండల కేంద్రంలో గాంధీనగర్ గ్రామంలో ఆదివాసి హక్కుల పోరాట సమితి "తుడుం దెబ్బ " కొత్తగూడెం మండల అధ్యక్షుడు పూనేం సందీప్, ప్రధాన కార్యదర్శి మల్లెల సారయ్య లు మార్చి 08, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా "ఆదివాసీ మహిళా రాష్ట్ర సదస్సును "విజయవంతం చేయాలనీ కర పత్రం ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం మండల అధ్యక్షుడు పూనేం సందీప్ మాట్లాడుతూ ఆదివాసి హక్కుల పోరాట సమితి " తుడుం - దెబ్బ " ఆదివాసీ మహిళా సంఘం ఆధ్వర్యంలో మార్చి 8, 2025 అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఆదివాసి మహిళ రాష్ట్ర సదస్సు ములుగు జిల్లా ఏటూర్ నాగారం కేంద్రంలో ఉదయం 11 గంటలకు "వై జంక్షన్ వద్ద ఉన్న కుమ్రం%శీ% భీం విగ్రహం " నుండి ఐటిడిఏ మీదిగా ర్యాలీ నిర్వహించడం జరుగుతుంది. అనంతరం సదస్సు ఏర్పాటు చేయడం జరుగుతుంది. సాయంత్రం 04:00 గంటలకు ఆదివాసి మహిళా సంఘం రాష్ట్ర కమిటీ ఎన్నిక, ఆదివాసి మహిళా సంఘం ములుగు జిల్లా కమిటీ ఎన్నిక ఉంటుంది. అంతర్జాతీయ మహిళా సదస్సుకు ఆదివాసి ప్రజలు ఆదివాసి మహిళలు కార్యకర్తలు ఆదివాసి ఉద్యోగులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ప్రపంచ వ్యాప్తంగా మహిళ శ్రామికులను గౌరవించిన రోజు, మహిళలకు పని గంటలు తగ్గింపు, ఓటు హక్కు కావాలని మహిళలపై అణిచివేతకు కారణమైన బూర్జవా వర్గ వారసత్వాన్ని పాలదోలండి అంటూ వేలాదిమంది మహిళలు వెలిగెత్తి చాటిన రోజు ఇతర చారిత్రాత్మక సంఘటనతో పాటు 146 మందిని కోల్పోయిన ట్రయాంగిల్ ఫ్యాక్టరీ దుర్ఘటనను స్మరించుకున్న రోజు ఆరోజు మార్చి 8, 1910 లో కోపెన్ హెగన్లో రెండో అంతర్జాతీయ సమావేశంలో ప్రముఖ కమ్యూనిస్టు యూదురాలు క్లారా జట్కిన్ కు మార్చ్ 8 ని అంతర్జాతీయతను కలిగి ఉందని మహిళల హక్కుల ఉద్యమాన్ని గౌరవించిందని మహిళల విశ్వవ్యాప్త ఓటు హక్కును సాధించింది కావున ఆ రోజులు అంతర్జాతీయ శ్రామిక మహిళా దినం జరుపుకోవాలని ప్రతిపాదించింది. ఆమె ప్రతిపాదనను అందరూ ఆమోదించి ఇప్పటికీ 115 సంవత్సరాలు కావస్తున్నది. క్లారా జెట్కిన్ చేసిన ప్రతిపాదన ప్రకారం మార్చి 8, అంతర్జాతీయ మహిళాదినంగా నిర్ణయించబడింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం మొదట 1911లో జర్మనీ,ఆస్ట్రియా, డెన్మార్క, స్విట్జర్లాండ్ లో జరుపబడింది.మనదేశంలో మహిళలు అత్యధికంగా గ్రామీణ ప్రాంతంలో ఉన్నారు. రైతంగా, రైతు కూలీ మహిళలు తరతరాలుగా భూస్వామ్య దోపిడికి గురవుతున్నారు. మహిళలు అత్యధికులు రైతాంగ,శ్రామిక వర్గాలకు చెందినవారే.ప్రపంచ వ్యాప్తంగా ఐక్య రాజ్యసమితి ఆదివాసి మహిళల కోసం అంతర్జాతీయ సదస్సు ఏర్పాటు చేయడం, భారత రాజ్యాంగంలో వివిధ రకాల నిబంధన ద్వారా స్త్రీలకు కొన్ని హక్కులు ప్రసాదించబడ్డాయి. మరోపక్క భారత రాజ్యాంగం ఆడ మగ సమానత్వాన్ని ప్రాథమిక హక్కుగా గుర్తించింది.కార్యక్రమం తుడుం దెబ్బ మండల కమిటీ సభ్యుడు బీజ్జ సందీప్, సిద్దబోయిన కిషోర్, మోకాళ బాబు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పరీక్షల పట్ల ఒత్తిడికి గురి కావద్దు

**ఇంటర్ ద్వితీయ సంవత్సర విద్యార్థిని విద్యార్థులకు ఆల్ ది బెస్ట్**

**పుల్సం పుష్పలత శ్రీనివాస్**

**తొలిసమయం మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల ప్రతినిధి ఏజాజ్ అలీ మార్చి 05**



ఇంటర్ మీడియట్ పరీక్షల సమయం కాబట్టి విద్యార్థులు వాటినే భూతంగా భావించి ఒత్తిడికి గురి కావద్దని మాజీ జెడ్పీటీసీ పుల్సం పుష్పలత శ్రీనివాస్ అన్నారు. విద్యార్థుల తల్లి దండ్రులు వారిపై ఎన్నో ఆశలు పెట్టుకొని జీవిస్తున్నారు వారి కళలను శ్రీకారం చేయలే గాని వారికి తీర్చలేని శోకాన్ని మిగల్చ వద్దు చదువులను నిర్లక్ష్యం చేసి చదువుకునే సమయంలో చదువుకోకుండ పరీక్షల సమయంలో భయానికి లోనై ఒత్తిడికి గురి కావద్దు విద్యార్థులంతా పరీక్షల నిర్ణీత సమయానికి పరీక్ష కేంద్రానికి హాజరై బాగా రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను ఇంటర్ రాస్తున్న విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ తెలిపారు.

## బీజేవైఎం మండల అధ్యక్షుడిని పరామర్శించిన రాష్ట్ర నాయకురాలు

**- ప్రతీ ఒక్క కార్యకర్తను కంటికి రెప్పలా చేసుకుంటాము - బీజేపీ రాష్ట్ర నాయకురాలు గుగులోత్ స్వరూప**



**తొలిసమయం మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల ప్రతినిధి ఏజాజ్ అలీ మార్చి 05**

కొత్తగూడ బీజేవైఎం మండల అధ్యక్షులు కొట్టె. శ్రీను కుటుంబాన్ని పరామర్శించిన బీజేపీ రాష్ట్ర నాయకురాలు గుగులోత్ స్వరూప తండ్రి కొట్టె. సమ్మయ్య అనారోగ్యం తో బుధువారం అనారోగ్యంతో బీజేవైఎం మండల అధ్యక్షులు కొట్టె శ్రీను తండ్రి అయిన కొట్టె సమ్మయ్య భౌతికయాన్ని సందర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కొట్టె సమ్మయ్య మరణ వార్త తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర నాయకురాలు గుగులోత్. స్వరూప హాజరు అయ్యి వారి భౌతికాయాన్ని పూలమాల వేసి నివాళ్లు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించడం. జరిగింది.ఈ కార్యక్రమం లో బీజేపీ గిరిజన మోర్చా వనభందు సెల్ రాష్ట్ర కన్వీనర్ బోడ. నవీన్ నాయక్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు తోటకూరి. మధు, బోనాల. ప్రవీణ్ చారి, బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు వాసం. సారయ్య, బీజేపీ మాజీ మండల అధ్యక్షులు వాసం. మునిందర్, బీజేపీ మండల నాయకులు బోడ. సుమన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101